క్లుప్తంగా

గురుకుల విద్యార్థుల నృత్య ప్రదర్శన

కల్లూరు: 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఖమ్మం పరేడ్ గ్రౌండ్స్‌లో తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, కల్లూరు కళాశాలకు చెందిన 50 మంది విద్యార్థినులు 'నయాజమానా ఆయేగా'అనే నృత్య ప్రదర్శనను ఇచ్చి పలువురి ప్రశంసలు పొందారు. ఈ నృత్యానికి సాహిత్య సంగీతాలను సమకూర్చడమే కాక నృత్య నిర్దేశకత్వం మ్యూజిక్ టీచర్ డాక్టర్ ప్రసన్న వ్యవహరించారు. ఇందులో పాల్గొన్న విద్యార్థులను, సహాయ సహకారాలు అందించిన ఉపాధ్యాయులను ప్రిన్సిపల్ కె.శ్రీలత, ఆర్‌సీఓ ప్రత్యూషలు అభినందించారు. ఈ నృత్య ప్రదర్శన జిల్లా కలెక్టర్, సీపీల సమక్షంలో జరిగింది.

గాయని బేగంకు సత్కారం

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లిలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విశ్రాంతి ఉద్యోగుల సంఘం భవనంలో శుక్రవారం ప్రముఖ గాయని బేగం దేశభక్తి గీతాలు ఆలపించారు. అనంతరం బేగంతో పాటు కె.సీతారావమ్మను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కేశవరెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు వి.చెంచిరెడ్డి, రామిశెట్టి సుబ్బారావు, అద్దంకి వెంకటరత్నం, ఏఎస్ ప్రకాశరావు, వెంకటాచార్యులు, సాంబశివరెడ్డి, కృష్ణయ్య, దాసు, కమలకుమారి, వాణి పాల్గొన్నారు.

ఉత్తమ రైల్వే ఉద్యోగిగా ధర్మేందర్

బోనకల్: 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బోనకల్ రైల్వే ఉద్యోగి సావర్థి ధర్మేందర్ ఉత్తమ ఉద్యోగిగా ఎన్నికయ్యారు. సికింద్రాబాద్ డివిజన్ రేల్వే మేనేజర్ శ్రీ భర్తేజ్‌కుమార్ జైన్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. విధి నిర్వహణలో వారు ప్రదర్శించిన నైపుణ్యాలను పలువురు కొనియాడారు.

పోస్టర్లు ఆవిష్కరణ

తల్లాడ: ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నారుగూడెంలో గ్రామ పంచాయతీ వర్కర్ల రాష్ట్ర ప్రథమ మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ నెల 28న వనపర్తిలో జరగనున్న ఈ మహాసభలను విజయవంతం చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఖమ్మం జిల్లా నాయకులు ఎస్.కె.లాల్‌మియా అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 12,769 గ్రామాల్లో 60 వేల మంది కార్మికులు పని చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మరియన్న, రమేష్, పిచ్చమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెసర రైతును ఆదుకోవాలి

మధిరరూరల్: కలుపు మందు పిచికారీ చేసి పంట నష్టపోయిన రైతుకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘం నాయకులు పాపినేని రామనరసయ్య, మందా సైదులు డిమాండ్ చేశారు. మండలంలోని ఆత్కూరు గ్రామంలో అంకె శివయ్య అనే రైతు రెండెకరాల విస్తీర్ణంలో పెసర పంట సాగు చేశాడు. పెసరలో కలుపు నివారణ కోసం మందు పిచికారీ చేయగా.. పంట మొత్తం ఎర్రబడి వాడిపోయింది. దీంతో బాధిత రైతు సంఘం నాయకులను ఆశ్రయించడంతో.. వారు రైతు పొలాన్ని పరిశీలించారు. రైతుకు జరిగిన నష్టంపై వ్యవసాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తామని వారు తెలిపారు.

కుర్చీలు వితరణ

చింతకాని: గణతంత్ర దినోత్సవం సందర్భంగా చింతకాని గ్రామ పంచాయతీ కార్యాలయానికి గ్రామానికి చెందిన యువకులు పొనుగోటి వీరకృష్ణ, వత్సవాయి సతీష్ పది కుర్చీలను శుక్రవారం వితరణ చేశారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రానికి సీలింగ్ ఫ్యాన్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ బండి సుభద్ర, ఉపసర్పంచ్ కిలారు వేణుగోపాల్, ఎంపీటీసీ సభ్యులు మేకనబోయిన రాంబాబు, గ్రామ పంచాయతీ కార్యదర్శి షేక్ సైదులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

నేడు మండలస్థాయి చెకుముఖి ప్రతిభ పరీక్ష

సత్తుపల్లి: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యాన మండల స్థాయిలో శనివారం చెకుముఖి సైన్స్ ప్రతిభా పరీక్ష నిర్వహించబడుతుందని ఆ సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు సాంబశివారెడ్డి, వెంకటేష్‌లు తెలిపారు. సత్తుపల్లిలోని పాతసెంటర్ ఉన్నత పాఠశాలలో శనివారం మధ్యాహ్నం 1.30 నుంచి 2.30 గంటల వరకు జరుగుతుందని, అనంతరం విజేతలకు బహుమతులు అందించటం జరుగుతుందని తెలిపారు. ప్రతి పాఠశాల నుంచి 8, 9, 10వ తరగతి విద్యార్థులు ముగ్గురు చొప్పున పాల్గొంటారని తెలిపారు.

బైక్ షోరూమ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

ఏన్కూరు: మండల కేంద్రంలో హరిప్రియ మోటార్స్ వారు నూతనంగా ఏర్పాటు చేసిన బైక్ షోరూమ్‌ను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శెట్టిపల్లి వెంకటేశ్వరావు, వేముల కృష్ణప్రసాద్, స్వర్ణ నరేందర్, పాశం శ్రీనివాసరావు, మేడ ధర్మారావు, చీరాల నర్సింహారావు, శివ, సర్దార్ బాబు తదితరులు పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

ఘనంగా గణతంత్ర దినోత్సవం

గణతంత్ర దినోత్సవ వేడుకలు అన్ని మండలాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అధికారులు, ప్రజాప్రతినిధులతో పాటు పలు సంఘాల నాయకులు జాతీయ గీతాన్ని ఆలపించి దేశభక్తిని చాటుకున్నారు. అనంతరం మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాల లేసి నివాళులర్పించారు. అనంతరం గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించి మిఠాయిలను పంచిపెట్టారు. పలు పాఠశాలల్లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్


సత్తుపల్లి: ఏసీపీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న ఏసీపీ రామానుజం, తదితరులు


వైరా: జెండా ఆవిష్కరిస్తున్న ఎమెల్యే రాందాస్ నాయక్

తహసీల్దార్ కార్యాలయాల్లో..


ముదిగొండ: తహసీల్‌లో.. తహసీల్దార్ రామారావు


ఎర్రుపాలెం: జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ ఉషాశారద, తదితరులు


ఏన్కూరులో.. తహసీల్దార్ శేషగిరిరావు


కల్లూరురూరల్: తహసీల్దార్ సాంబశివుడు


బోనకల్: తహసీల్దార్ పున్నం చందర్


కొణిజర్లలో.. తహసీల్దార్ తఫజుల్ హుస్సేన్


తల్లాడ: తహసీల్‌లో..


కల్లూరు: ఆర్డీఓ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఆర్డీఓ అశోక్‌చక్రవర్తి


బోనకల్: జెండా ఆవిష్కరిస్తున్న ఎస్సై సాయికుమార్


సత్తుపల్లిటౌన్: సత్తుపల్లికోర్టులో సీనియర్ సివిల్‌జడ్జి పి.అరుణకుమారి


కారేపల్లి సొసైటీ కార్యాలయంలో..


మధిర: జెండా ఆవిష్కరిస్తున్న సీఐ జాటోత్ వసంత్ కుమార్


సత్తుపల్లిరూరల్: గంగారం 15వ బెటాలియన్‌లో జెండా ఆవిష్కరిస్తున్న కమాండెంట్ పి.వెంకటరాములు


చింతకాని: మండల పరిషత్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎంపీడీఓ శ్రీనివాసరావు


వేంసూరు: ఎంపీడీఓ కార్యాలయంలో..


మధిర: జాతీయ జెండాకు వందనం చేస్తున్న న్యాయమూర్తి కార్తీక్ రెడ్డి, తదితరులు


తల్లాడ: మహనీయుల వేషధారణలో అన్నారుగూడెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు


వైరా: వేడుకల్లో పాల్గొన్న సీఐ సాగర్, సిబ్బంది


ముదిగొండ: పోలీస్ స్టేషన్‌లో.. ఎస్సై నరేష్

విద్యార్థులకు బహుమతులు అందజేత

సదాశివునిపేటలో..


బహుమతులు అందుకున్న విద్యార్థులు

సత్తుపల్లి: మాదిరాజు బాపిరాజు, సుశీలాదేవి స్మారక ఆటల పోటీల విజేతలకు శుక్రవారం సత్తుపల్లి మండలం సదాశివునిపేటలో సర్పంచ్ తుంబూరు సరస్వతి, ఉపసర్పంచ్ కాలినేని వెంకటేశ్వరరావు చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం బుచ్చిబాబు, ఉపాధ్యాయులు మాదిరాజు మాలతి, సత్యనారాయణరెడ్డి, దామోదర్‌రెడ్డి, అయ్యదేవర శేషగిరిరావు పాల్గొన్నారు.

భాగ్యనగర్‌లో..

కారేపల్లి: మండలంలోని భాగ్యనగర్‌తండా ప్రాథమికోన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా.. పాఠశాల స్థలదాత గుగులోత్ మున్యా నాయక్ జ్ఞాపకార్థం నిర్వహించిన ఆటలపోటీలు, చదువులో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో స్థలదాత మున్యా నాయక్ కుమారులు బావ్‌సింగ్, సర్పంచ్ సుజాత బన్సిలాల్, ఎంపీటీసీ సభ్యురాలు ఈశ్వరీనందరాజ్, గ్రామ కార్యదర్శి సురేష్, ప్రముఖ వైద్యుడు శేఖర్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం పాఠశాలలో..


వైరారూరల్: ఖానాపురంలో..

వైరారూరల్: వైరాలోని ఖానాపురం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు షేక్ లాల్ మహ్మద్ చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కల్లూరు సీపీఎస్‌లో..

కల్లూరు: కల్లూరు సీపీఎస్ విద్యార్థులకు కల్లూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసేందుకు లయన్ రాయల మురళి రూ.4 వేలు, దోసపాటి భాస్కర్‌రావు రూ.1,000 విరాళం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నున్నా కృష్ణయ్యకు అందించారు. కార్యక్రమంలో జోనల్ చైర్మన్ చలువాది నగేష్, ఉపాధ్యక్షులు గంగుల నారాయణరావు, రాయల నాగేశ్వరరావు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం జెడ్పీ పాఠశాలలో..


విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎస్సై సురేష్

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఇటీవల విద్యార్థులకు క్రీడల పోటీలను నిర్వహించారు. కాగా శుక్రవారం పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఎస్సై ఎం.సురేష్, ఎంపీపీ దేవరకొండ శిరీష, హెచ్‌ఎం జీవీఎస్ రాజు బహుమతులు అందించి అభినందించారు. విజేతలకు స్థానిక కాంగ్రెస్ టౌన్ కమిటీ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్ రూ.7వేల విలువైన బహుమతులు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మొగిలి అప్పారావు, ఉపాధ్యాయులు పెరుమాళ్ల శ్రీను, మార్నెళ్ల సూర్యనారాయణ, పీవీఎస్ శేఖర్, శ్రీనివాసరెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ మహాసభలను జయప్రదం చేయాలి


మాట్లాడుతున్న మనోహర్ రాజు

మధిర/ఎర్రుపాలెం: ఖమ్మం నయాబజార్ పాఠశాల ఆవరణలో ఫిబ్రవరి 11, 12 తేదీల్లో జరగబోయే టీపీటీఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ యూనియన్ ఆహ్వానసంఘ అధ్యక్షుడు వి.మనోహర్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్, ఎర్రుపాలెం మండల కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్ హనుమంతరావు, భాషీసలు పిలుపునిచ్చారు. మధిర పట్టణంలోని టీవీయం పాఠశాల ఆవరణలో శుక్రవారం ఆ యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ.. యూనియన్ రాష్ట్ర మహాసభలకు ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులతో పాటు మేధావులు జగన్మోహన్ సింగ్, హరగోపాల్, బుర్రా రమేష్, వేణుగోపాల్, కోదండరామ్, లక్ష్మీనారాయణ, ఖాసీం, ప్రసాద్, నరసింహారెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. ఈ మహాసభల్లో విద్యారంగం ఎదుర్కొంటున్న సంక్షోభం, సమ సమాజ స్థాపనకు విద్యారంగం ఆవశ్యకత, ఆర్థిక పరిస్థితులు, ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు తదితర అంశాలపై ప్రసంగం ఉంటుందన్నారు. మొదటిరోజు ఉపాధ్యాయుల ర్యాలీ ఉంటుందని, ఉద్యోగులు, మేధావులు అధిక సంఖ్యలో హాజరై ఈ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్లు రవికుమార్, ముత్తయ్య, ఎంఈఓ ప్రభాకర్, సంగమేశ్వరరావు, హనుమంతరావు, జవహర్, శైలకుమారి, సత్యనారాయణ, ఆర్‌బి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి


మాట్లాడుతున్న నిమ్మటూరి రామకృష్ణ

సత్తుపల్లిరూరల్: పాఠశాలల్లో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు ఐదు నెలలుగా చెల్లించాల్సిన పెండింగ్ వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు నిమ్మటూరి రామకృష్ణ డిమాండ్ చేశారు. స్థానిక కాకతీయ కళాశాలలో శుక్రవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఐదు నెలల నుంచి రావాల్సిన మెనూ చార్జీలను కోడిగుడ్ల బిల్లులు, రాగిజావా కాసినందుకు గాను పెండింగ్‌లో ఉన్న వేతనాలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు చెల్లించాలని కోరారు. ఈ సమస్యలపై వచ్చే నెల 16న స్కీమ్ వర్కర్లంతా దేశవ్యాప్తంగా నిర్వహించే బంద్‌లో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం ఉపాధ్యక్షురాలు జరీనా, సహాయ కార్యదర్శి జె.వెంకటలక్ష్మి, ఏఐటీయూసీ మండల కార్యదర్శి కె.బసవయ్య, మండల అధ్యక్షుడు తెలగారపు రామారావు, సీపీఐ మండల కార్యదర్శి టి.యోబు, మధ్యాహ్నభోజన కార్మికులు పూచి సీత, పాదిలి జయమ్మ, ఎస్‌కె రహిమున్నీసా, సీహెచ్ భారతి, శ్రీలక్ష్మి, అనసూయ, సత్యవతి, షేక్ మోబినా, పార్వతి, కర్నాటి కమల, పుల్లమ్మ, విజయలక్ష్మి, రాజ్యలక్ష్మి, వెంకటమ్మ, వీరమ్మ పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ


సైకిళ్లు అందజేసిన నాగేశ్వరరావు, గ్రామస్తులు

మధిరరూరల్: మాటూరుపేట ప్రాథమికోన్నత పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు. సామినేని వాజయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయన మనవడు, ఎన్ఆర్ఐ సామినేని రవి ఆర్థిక సహకారంతో శుక్రవారం పాఠశాలలో విద్యార్థులకు ఫౌండేషన్ వ్యవస్థాపకులు, రవి తండ్రి నాగేశ్వరరావు చేతుల మీదుగా ఉచితంగా సైకిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో నెల్లూరు రవి మాట్లాడుతూ.. సామినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాటూరుపేట గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. రైతులకు టార్చ్ లైట్లు, హెల్మెట్లు పంపిణీ చేశామని, గతేడాది కూడా విద్యార్థులకు 46 సైకిళ్లను ఇచ్చినట్లు తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ఎంతోమంది పేదవారికి శుక్లాలకు ఆపరేషన్ చేయించి, కళ్లజోళ్లు, మందులు ఉచితంగా ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో ప్రజల సౌకర్యార్థం బల్లలు ఏర్పా టు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సామినేని నాగేశ్వరరావును గ్రామ ప్రజలు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తిరుమలరావు, నరసింహారా వు, రమాదేవి, ప్రభుత్వ వైద్యులు వీరబాబు, శ్రీనివా సరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇబ్రహీం, ఉపాధ్యాయులు వీరయ్య, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి కృషి చేయాలి

చింతకాని: గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తహసీల్దార్ రమేష్ తెలిపారు. మండలంలోని పాతర్లపాడు గ్రామంలో ఉన్నటువంటి వైకుంఠథామంలో గ్రామానికి చెందిన పాశం వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం వారి కుమారులు గోపాలరావు, శ్రీనివాసరావు రూ.80 వేల వ్యయంతో నిర్మించిన బోరు, మోటారు, స్నానవాటికలను తహసీల్దార్ శుక్రవారం ప్రారంభించారు. అలాగే కొలిపాక సత్యం జ్ఞాపకార్థం వారి కుమారుడు వెంకటేశ్వర్లు కేశఖండన గద్దెను నిర్మించారు. దాతల సహకారంతో విద్యుత్ సౌకర్యాన్ని కల్పించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ పిచ్చయ్య, ఉపసర్పంచ్ శ్రీనివాసరావు, ఎంపీటీసీ ప్రసాద్‌రావు, వార్డు సభ్యులు, దాతలు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల అభివృద్ధికి కృషి


సమావేశమైన పూర్వ విద్యార్థులు

మధిర: మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కళాశాల పూర్వ విద్యార్థి సంఘం ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. శుక్రవారం మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి సంఘం సమావేశం ప్రిన్సిపాల్ శాస్త్రి అధ్యక్షతన సంఘం కోఆర్డినేటర్ అరుణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఆ సంఘ అధ్యక్షుడు మాధవరపు అశోక్ బాబు, ఉపాధ్యక్షుడు పాగి బాలస్వామి, సెక్రెటరీ మహమ్మద్ జమీర్, జాయింట్ సెక్రెటరీ పోతినేని హనుమంతరావు, ట్రెజరర్ బొగ్గుల మదన్ మోహన్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ చావా రామచంద్రరావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ పల్లపోతు కృష్ణారావు పాల్గొన్నారు. వైస్ ప్రిన్సిపాల్ కె.రవికుమార్ ఆధ్వర్యంలో కళాశాల అధ్యాపక బృందం పూర్వ విద్యార్థి సంఘం సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఎస్.ఇందిర, డాక్టర్ కె.వీరన్న, ఎం.శ్రీనివాసరావు, అధ్యాపకేతర బృందం హరనాథ్ బాబు, వెంకటేశ్వరరావు, అహ్మద్ పాషా పాల్గొన్నారు.

ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేత

సత్తుపల్లిరూరల్: కోవిడ్ బారినపడి మృతి చెందిన సింగరేణి కాంట్రాక్ట్ ఉద్యోగి కుటుంబానికి సంస్థ శుక్రవారం రూ.15 లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కును బాధిత కుటుంబానికి పంపిణీ చేసింది. కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తున్న మోరంపూడి రమేష్ కోవిడ్ సమయంలో కరోనాతో మృతి చెందాడు. ఈ నేపథ్యంలో మృతుని భార్య లక్ష్మికి రూ.15 లక్షల ఎక్స్‌గ్రేషియాను పీఓ ఎస్.వెంకటాచారి అందించారు. కార్యక్రమంలో పీఈపీ లక్ష్మీనర్సింహారావు, దుర్గాప్రసాదరావు, దేవదాస్, పిట్ సెక్రటరీలు రామారావు, నర్సింహారావు పాల్గొన్నారు.